10

# ఆరు గంటలు, 2

## మత్తయి 27:45-54; మార్కు 15:33-39; లూకా 23:44-47; యోహాను 19:28-30

*"యేసు ఆ చిరక పుచ్చుకొని – సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను" (యోహాను 19:30).*

### చివరి మూడు గంటలు

సిలువ మీద యేసుయొక్క చివరి మూడు గంటలు సమయంలో, అసాధారణమైన చీకటి ఆవరించింది. నిశ్శబ్దము పాలించింది. చనిపోవుచున్న ముగ్గురి మూలుగుల మరియు బొట్టులుగా పడియున్న వారి రక్తము యొక్క శబ్దము మాత్రమే అక్కడ ఎల్లరకూ వినవస్తోంది.

చివరి మూడు గంటలలో, మరో నాలుగు వాక్యములను త్వరగా విజయవంతంగా చెప్పాడు. "ఏలీ, ఏలీ, లామా సబక్తాని?" అని బిగ్గరగా అరచాడు. అనువదిస్తే, దాని అర్థము, "నా దేవా, నా దేవా, నన్నెందుకు చేయివిడితివి?" (మత్తయి 27:46; మార్కు 15:34). యేసు పాపముగా అగుటకు దేవుడు అనుమతించాడు (2 కొరింథీయులకు 5:21). ఇందువలన, దేవుడు మరియు యేసు వేరుపరచబడినారు. ఎంతటి భయంకరమైనది! ఓ, పాపము ఎంత లోతైనది!

మానవుడు కలిగించే ఎలాంటి శిక్షకంటెను దేవునినుండి కలిగిన ఎడబాటే దేవుని కుమారునికి చాలా లోతైన గాయము. ఈ వాక్యము మానవుడు కోల్పోయిన దానిని మరియు అతని నిస్సహాయతను బిగ్గరగా ఘోషిస్తోంది. యేసు మరణం, పాపం మీద విజయాన్ని పొందడమేకాక, మరణం మీద కూడా జయించింది (హెబ్రీయులకు 2:14–18). క్రైస్తవులు మరణమును గూర్చి భయపడనక్కరలేదు. అపవాది ఓడించబడ ిన శత్రువు; పాపము జయించబడిన శాపం. మరణము దాని ముల్లును కోల్పోయినది (1 కొరింథీయులకు 15:21–26, 51–58).

యేసు, దేవుని యొక్క చిత్తము జరిగించబడినదని తెలుసుకొని, తనను తాను అనుమతించుకొని, "నేను దప్పిగొనియున్నాను" అని అన్నాడు. ఆయన ఐదవ మాటలో క్రీస్తు యొక్క మానవత్వమును చూడవచ్చు. మానవత్వము యొక్క లోతైన ఏడ్పు "నేను దప్పికొనియున్నాను" అనునది (యోహాను 19:28, 29; KJV). జబ్బు ద్రాక్షారసం చేతిలోవుంది. యేసు కొరకు మంచి జరిగించినప్పుడు కూడా, అది చాలా తక్కువైనదే. "జీవ జలము" దప్పిగొనియున్నది! (యోహాను 6:51–58). యేసు ఆయన యొక్క

దేవత్వమును ఉపయోగించి ఆయన మానవత్వమును రద్దుచేయలేదు.

ఒకని మానవత్వపు హక్కులన్నిటిని సిలువవేయుట తీసివేసినది. యెషయా యిలా వ్రాసాడు, “కాని ఆయనను చూచే వారందరు చాలా భీతి చెందుదురు ఎందుకనగా ఆయన మనిషిగా గుర్తించలేనంతగా శ్రమపొందాడు” (యెషయా 52:14; CEV). యూదులు మెస్సీయకొరకు ఎదురుచూచారు, కాని వారు ఆయనను తిరస్కరించారు, మరియు ఆయన వచ్చినప్పుడు వారు ఆయనను సిలువ వేశారు. వారి విశ్వాసము ఏమైయుండిందో అది వారి మరణముగా మార్చబడింది. ఒక మతము మెస్సీయ లేకుండుట కంటే ఖాళీయైనది వేరొకటిలేదు.

దేవుడు మారనివాడు. యేసు, దేవుని కుమారుడు, దేవుడు ఎలాగుండునో సిలువనుండి ప్రత్యక్షపరచాడు. సిలువ మీద ఆరు గంటలుండిన తర్వాత, ఆయన మాట్లాడగలిగిన ఒకే మాట: “ఇది సమాప్తమైనది!” (యోహాను 19:30). “పని చేయబడింది!” ఇప్పుడు దేవుడు పాపులకు తీర్పుతీర్చునప్పుడు నీతిమంతుడుగా ఉండగలడు. మన రక్షణ కొరకు తండ్రి ఆయనను పంపిన ప్రతి పనిని చేసి ముగించాడని యేసు చెప్పుచున్నాడు. పరలోకము నిత్యమైనది; దేవుడు మనకొరకు ఏమి చేసాడో అవగాహన చేసుకొనుట ప్రారంభించుటకు మనలను నిత్యత్వములోనికి తీసుకుపోవును. దేవునితో కూడా ఉంటూ ఆయన మహిమను తరువాత అర్థము చేసుకొందుము. యేసు అక్కడ “గొఱ్ఱెపిల్ల” (ప్రకటన గ్రంథమంతటిలో చూపబడినట్లు) వలె ఉండును. నిత్యత్వమంతయు యేసు చెప్పిన, “ఇది సమాప్తమైనది!” అను దాని అర్థమును ప్రకటించును.

మానవుడు దేనినైతే చేయలేడో, దానిని యేసు చేసాడు. అపవాది (నేరారోపకుడు) నోరు మూయబడింది (ప్రకటన 12:9-11). పాత మోషే ధర్మశాస్త్రము సిలువకు మేకులతో కొట్టబడింది. నూతన క్రీస్తు చట్టం అమలులోకి వచ్చింది (హెబ్రీయులకు 8:6-13; 9:12-18; 10:4-14, 18-31). ఇప్పటివరకు చెప్పబడిన గొప్ప పదము “ఇది సమాప్తమైనది!”

యేసు తన చివరి మాటను సిలువమీద ఒక బిగ్గర స్వరముతో పలికాడు: “ ‘తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను,’ ఆయన తన చివరి ప్రాణము విడిచినాడు” (లూకా 23:46). ఆశ్చర్యము! ఆయన బిగ్గరగా మాట్లాడుట గొప్ప ప్రయాసను అధిగమించినది. ఆయన యొక్క చివరి మాటలు అందరు వినాలని ఆయన కోరుకొన్నాడు. ఆయన తన శరీరమును లేదా తన ప్రాణము దేవునికి అప్పగించలేదనే విషయాన్ని గమనించండి. ఆయన తన ఆత్మను అప్పగించాడు. యేసు, దేవుని యొక్క కుమారుడు, చనిపోవుటకు ఎన్నుకొన్నాడు!

యేసు ఆయన యొక్క సమస్తమును మన రక్షణకొరకు ఇచ్చాడు! ఆయన అనుచరులు కూడా సమర్పణ జీవితం కలిగి జీవించాలి. సంఘమునందు సభ్యులు కానివారికి ప్రాథమికంగా ప్రయోజనముకొరకు భూమిమీద ఉనికి కలిగియున్న సంస్థ సంఘము మాత్రమే.

## సిలువ యొక్క మహిమ

ఆయన మహిమ పరచబడుటను గూర్చి మాట్లాడినదానికంటె సిలువ వేయబడుటను గూర్చి ఎక్కువగా యేసు మాట్లాడలేదు. "తండ్రీ, నా గడియ వచ్చియున్నది; కుమారుడు నిన్ను మహిమపరచునట్లు, నీ కుమారుని మహిమపరచుము"; "తండ్రీ, లోకము పుట్టక మునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము" (యోహాను 17:1, 5) అని ఆయన అన్నాడు. ఘోరమైన అమానుష సిలువ శిక్షను మన దేవుడు గొప్పగా ప్రేరేపించునదిగా మార్చాడు!

దేవుడు! "మనకుపైన" ఉన్నాడని అర్థము చేసుకోనంతవరకు, "మనలో ఉన్నాడని" లేదా "మన ప్రక్కనే" దేవుడు ఉన్నాడని మాట్లాడకు. దేవునికి రెండు సింహాసనములున్నవి – ఒకటి ఉన్నతమైన పరలోకమందు మరియు మరోకటి చిన్నదైన హృదయమునందు. క్రీస్తు సిలువను అర్థంచేసుకొనునంతవరకు క్రీస్తును గ్రహించలేం! మహిమకు పాత్రుడైన ఒకే ఒక వ్యక్తి తన తండ్రికి దానినంతటిని యిచ్చాడు. గనుక దేనియందు కాకుండా క్రీస్తు సిలువయందే మహిమపర్చుదము (గలతీయులకు 6:14).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*